# కర్నూలు | నంద్యాల వార్త

19 డిసెంబరు, 2022 సోమవారం పేజీలు 4


## నిప్పుకణికలై మండిన పూలనిప్పులు కవిత్వం..

**- కవులు సమాజాన్ని మార్చే కవిత్వం రాయండి : డా.వి బ్రహ్మారెడ్డి**

**కర్నూలు నూ యిటి, డిసెంబరు 18, ప్రభాతవార్తః** సమాజాన్ని పురోగమణంలో నడిపించే కవిత్వం వర్తమాన సమాజానికి అవసరమని ఈదిశగా పయనిస్తున్న స్వయంప్రభ కవిత్వం కొత్తదారులు పరుచుకున్నదని ఇది సమాజ మార్పుకు సంకేతంగా విశ్వసిస్తున్నానని ప్రజా వైద్యులు డా. బ్రహ్మారెడ్డి అన్నారు. నగరం లోని లలితాకళా సమితిలో సాహిత్య స్రవంతి అధ్వర్యంలో ఆదివారం ఉదయం స్వయంప్రభ రాసిన పూలనిప్పులు కవిత్వాన్ని ఆయన అవిష్కరించారు. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, రచయిత్రీ ఎన్ నాగమణి అధ్య క్షతన జరిగిన ఈసభలో ఆయన మాట్లాడుతూ కవులు తమ రచనలతో నిరంతరం సమాజాన్ని మార్చే కవిత్వం రాయాలని కవిత్వం అంటే పాట జనబాహుళ్యంలోకి అతి త్వరగా వెళుతుందని, కవులు ప్రజాపాటలపై దృష్టి సారించాల న్నారు. పుస్తకాన్ని సిల్వర్‌జూబిలి కళాశాల అధ్యాపకురాలు రచయిత్రీ డా.యం వెంకట లక్ష్మమ్మ సమిక్షిస్తు పూలనిప్పుల కవిత్వం ప్రాపంచిక దృక్పదం కలిగి అనేక మానసిక సంఘర్షణలను కవిత్వంగా మలిచిందన్నారు. జీవితంలో జరిగే అనేక అటుపోట్ల సమాహారమే ఈ కవిత్వమన్నారు. నంది అవార్డు గ్రహిత పత్తి ఓబులయ్య మాట్లాడుతూ కవయిత్రీ రాశారని ఇది సాహిత్యంలో కొత్త ఒరవడిని తీసుకువస్తుందన్నారు. ఈ అవిష్కరణ సభలో సాహిత స్రవంతి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయ్యన్న, చక్రపాణి యాదవ్, ప్రచార కార్యదర్శి పఠాన్ సుల్తాన్ ఖాన్, కవులు మారుతీ పౌరోహితం, సయ్యద్ జహీర్ అహ్మద్, డా.నాగమ్మ, కవితా వెంకటేశ్వర్లు, విద్యాసాగరనందసా స్వామి పాల్గొన్నారు.

# జగన్ పాలనతో రాష్ట్రం దివాలా ..!

**- అప్పుల కుప్పగా మార్చారు...**
**- పోరాటాలకు సిద్ధం కండి**
**- సిపిఐ రామక్రిష్ణ**

**కోడుమూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త ః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రం దివాలా తీసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ అన్నారు. జిల్లాలో ఈనెల 16వ తేది నుంచి 20 వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు రక్షణ కాలినడకన పాదయాత్రలో భాగంగా ఆదివారం సాయంత్రం పాదయాత్ర కోడుమూరుకు చేరింది. ఈ సందర్భంగా పాతబస్టాండులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మూడున్నర ఏళ్లలో వైకాపా ప్రభుత్వ వైపల్యాలపై తీవ్ర స్థాయిలో ఎండగట్టారు. చేతకాని ప్రభుత్వ విధానాల వల్ల నేడు రైతాంగం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ఆంధోళనవ్యక్తం చేశారు. ఈ ఏడాది అధిక వర్షాలకు రైతులు పూర్తి స్థాయిలో పంట నష్టాలకు గురయ్యారని వాపోయారు. జిల్లాలో 6లక్షలకు పైగా రైతులు పంటలను సాగు చేయాగా అతివృష్టికి కారణాలకు 5లక్షల ఎకరాలల్లో పంట నష్టాలు జరిగాయన్న విషయం సాక్షత్తుగా వ్యవసాయ అధికారులే నివేదికలు అందిస్తున్నా ఇంత వరకు వైకాపా ప్రభుత్వం ఎలాంటి సహాయాక చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పకృతి వైపరిత్యాలు, నకిలీ విత్తనాల మూలంగా రైతులు సాగు చేసిన పత్తి పంటలకు భారీ నష్టం వచ్చిందన్నారు. అలాగే ఉల్లి, టమోటా పంటలకు కూడా పెద్ద ఎత్తున నష్ట పోయ్యారన్నారు. ఈ పంట నష్టాలపై నంద్యాల, కర్నూలు జిల్లాలో ఉండే ఇద్దరు ఎంపీలు, మంత్రులు, ఎమ్మేల్యేలు అంతా వీటిపై ఇంత వరకు నోరు మెదపడం లేదన్నారు. వైకాపా ప్రజాప్రనిధులు అంతా ప్రతి రోజు నిర్వహిస్తున్న గడప గడప కార్యక్రమంలో వారు రైతుల పొలాలలకు వెళ్లండన్నారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నెల రోజుల్లో పట్టుమని పది రోజులు కూడా రాష్ట్రంలో ఉండరని, ఆయన పర్యటన అంతా ఢిల్లీలో అప్పుల కోసం చక్కర్లు కొడుతున్నారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో ఇప్పటికే రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 8లక్షల 60వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని, మరో ఏడాదిల్లోగా పది లక్షల కోట్లకు అప్పులు చేసే పరిస్థితులు ఉన్నాయన్నారు. భారీ స్థాయిలో చేసిన అప్పులతో ఏమి చేశారని ప్రశ్నించారు. రైతుల సంక్షేమం కోసం చేసింది ఏదీ లేదు, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు, పరిశ్రమలు, రోడ్లు, హంద్రీ నీవా కాల్పుల వెడల్పు, ప్రాజెక్టుల నిర్మాణాలు ఏవి లేవు కానీ రాష్ట్రం మాత్రం అప్పుల కుప్పగా మార్చారన్నారు. రాష్ట్రం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టాలంటే రైతులంతా పోరాటాలకు సిద్ధం కావాలని, పోరాటాలతో హక్కులను సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఈ నెల 20వ తేదిన చేపట్టిన రైతుల ధర్నాకు పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలన్నారు. ఈ సభలో జిల్లా సిపిఐ, సిపిఎం నాయకులు రామచంద్ర, గిడ్డయ్య, జగన్నాథం, గోసేదేశాయ్, రావ ఆంజినేయులు, స్థానిక నాయకులు బి.రాజు, బిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నియంత్రించండి : జిల్లా ఎస్పీ

**: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవు....**
**: జాతీయ రహదారులపై రాంగ్ రూట్ లలో వెళ్ళరాదు....**
**: పోలీసుల సూచనలు పాటిస్తూ గమ్యాలకు క్షేమంగా చేరాలి..**

**కర్నూలు క్రైమ్, డిసెంబర్, 18, ప్రభాతవార్త ః** రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన చేసేలా చర్యలు చేపట్టాలని జరిమానాల కంటే అవగాహన కల్పించడం ముఖ్యమని జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. వివరాలు గత వారం రోజులుగా డిసెంబర్ 11 నుండి 17 వరకు తేది వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై పోలీసులు తీసుకున్న చర్యలు వివరాలను ఆదివారం విడుదల చేశారు. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సులు లేని వారిపై 553 కేసులు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 2700 కేసులు మైనర్ల పై 33 కేసులు. ఒన్‌వే లో రాంగ్ రూట్ వెళ్ళిన వారిపై 49 కేసులు. మొబైల్ మాట్లాడుతూ వాహనం నడిపిన వారిపై 115కేసులు. ఏలాంటి రికార్డులు పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన వారి పై 4550 కేసులు. సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కారు జీవులు తదితర వాహన చోదకుల పై 82 కేసులు. అతివేగంతో వెళ్లి న వాహనాల పై 666 కేసులు. ఓవర్ లోడింగ్‌తో వేళ్లిన వాహానాల పై 133 కేసులు. ట్రిబుల్ రైడింగ్ పై 445 మంది కేసులు. రాంగ్ పార్కింగ్ చేసిన ద్విచక్రవాహానాల పై 419 కేసులు. రాంగ్ పార్కింగ్ చేసిన త్రీవీలర్ మరియు ఫోర్ వీలర్ వాహనాల పై 230 కేసులు. డ్రంకన్ డ్రైవ్ 4 కేసులు నంబర్ ప్లేట్ లేని వాహనాల పై 138 కేసులు. మొత్తం 5 లక్షల 42 వేల ఈ-చలనాల పెడింగ్‌లో ఉన్నాయని ఈ వారంలో 15096 ఈ చలనాలను రూ.32 లక్షల 17 వేల రికవరీ చేశామన్నారు. జిల్లా మొత్తంలో 34 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగినా రహదారులపై ఇబ్బందికరంగా వాహనాలు నిలిపినా వెంటనే డయల్ 100కు సమాచారం చేరవేయాలని జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. .డ్రంకన్ అండ్‌డ్రైవ్ మైనర్ డ్రైవింగ్ లపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. వీటితో పాటు హెల్మట్ సీటు బెల్టు ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనదారులు ట్రాఫీక్ పోలీసుల నిబంధనలు సూచనలు పాటిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా గమ్యాలకు క్షేమంగా చేరాలని ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ విజ్ఞప్తి చేశారు.

## హంద్రీనీవా కాలువ వద్ద..
# గాలింపు చర్యలు ముమ్మరం

**- రంగంలోకి దిగిన ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు..**
**- గల్లంతైన ఇంటర్ విద్యార్థి ఆచూకీ తెలియని వైనం...**
**- అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి..**
**- విద్యార్థి గల్లంతుపై విచారణ చేపట్టిన పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్..**

**వెల్దుర్తి, డిసెంబర్18, ప్రభాతవార్త :** హంద్రీనీవా కాలువలో నిన్నటి దినం శనివారం మోడల్‌స్కూల్ ఇంటర్ విద్యార్థి అల్తాఫ్‌హుస్సేన్ ఈతకై తోటి విద్యార్థులతో వెళ్లి గల్లంతైన విషయం తెలిసిందే. ఇది జరిగి 24 గంటలు పూర్తయిన ఆచూకీ దొరకలేదు. వెల్దుర్తి సిఐ యుగంధర్ ఆధ్వర్యంలో క్రిష్ణగిరి ఎస్సై చంద్ర శేఖర్‌రెడ్డి, పోలీస్‌సిబ్బంది .రంగంలోకి ఎస్‌డి ఆర్‌ఎఫ్ బృందాలు 3 టీమ్‌లుగా గాలింపు చర్యలు చేపట్టారు. హంద్రీనీవా కాలువ వెంట 6 కిలోమీటర్ల మేర కాలువలో దిగి కొందరు, ఈత పడుతూ మరికొందరు ఆదివారం పొద్దుపోయే దాకా వెతికారు. చీకటి పడడంతో వారు హంద్రీ నీవా కాలువలోంచి బయటకు వచ్చారు. గల్లంతైన విద్యార్థి తల్లితండ్రులు తాహెరాబేగం, ఖాజా హుస్సేన్, పెద్దనాన్న ఇబ్రహీం అతని సోదరులు అక్కడే ఉదయం నుంచి తమ పిల్లాడి ఆచూకీ ఏమైనా దొరుకుతుందో అంటూ తీవ్ర ఆవేదనతో ఎదురు చూస్తున్నారు. తమ పిల్లాడిని గుర్తుతెచ్చుకొని కన్నీరు మున్నీరుగా విలపించడం అక్కడ ఉన్న వారికి కలచివేసింది. సిఐ, ఎస్సైలు వారికి ధైర్యం చెప్పారు. రాత్రి సమయంలోను వాలంటీర్లతో కాలువ వెంట తిరుగుతూ గాలింపు చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకున్నామన్నారు.

**–గల్లంతైన విషయంపై అధికారులతో మాట్లాడిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవిః** వెల్దుర్తి పట్టణానికి చెందిన తాహెరాబేగం, ఖాజా హుస్సేన్‌ల పెద్దకుమారుడు అల్తాఫ్‌హుస్సేన్ క్రిష్ణగిరి మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతూ హంద్రీనీవా కాలువలో ఈతకు వెళ్లి గల్లంతైన విషయం తెలుసుకున్న పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి చలించిపోయారు. ఇందుకు సంబంధించి ఆమె అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థి తల్లితండ్రులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నట్లు ఆమె తెలిపారు. కుటుంబసభ్యులకు తాము అండగా ఉంటామన్నారు. అదేవిధంగా క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి హంద్రీనీవా కాలువ వద్దకు చేరుకొని విద్యార్థి తల్లితండ్రులతో మాట్లాడారు. అధైర్యపడకండని భరోసా ఇచ్చారు.

**– విద్యార్థి గల్లంతుపై విచారణ చేపట్టిన పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్ః** క్రిష్ణగిరి మోడల్‌స్కూల్ ఇంటర్ విద్యార్థి అల్తాఫ్ హుస్సేన్ హంద్రీనీవా కాలువలో గల్లంతైన విషయంపై పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్, తహశీల్దార్ పురుషోత్తంలు ఆదివారం హంద్రీనీవా కాలువ వద్ద విద్యార్థి తల్లితండ్రుల వద్ద స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే తమ కుమారుడు ఈతకు వెళ్లి గల్లంతయ్యాడని తల్లితండ్రులు ఆరోపించారు. స్కూల్ నుంచి స్కూల్ జరిగే సమయంలోనే 16 మంది బయటకు వస్తే ఎవరు పట్టించు కోకపోవడం వల్లే ఇలా జరిగిందని వారు అధి కారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీఓ, తహశీల్దార్‌లు మోడల్ స్కూల్‌కు వెళ్లి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులపై విచారణ చేపట్టారు.

## జనం మెచ్చిన పాలన జగన్‌కే సాధ్యం : ఎమ్మెల్యే శిల్పా

**నంద్యాల క్రైం, డిసెంబరు 18, ప్రభాతవార్తః** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, రైతు భరోసా కేంద్రాలు, దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ప్రజలు మెచ్చిన పాలన జగన్‌కే సాధ్యమంటూ నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 67వ రోజు 31వ వార్డులో గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను లబ్దిదారులకు అందించి ఇంకా ఏమైనా సమస్య లున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. గతంలో సంక్షేమ పథకాల కోసం ఎదురుచుసేవారమని ఇప్పుడు ఇంటివద్దకే సంక్షేమ పథకాలు రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందించిందని నవరత్నాల ద్వారా ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయని ఎలాంటి అవినీతి లేకుండా బటన్ నొక్కడం ద్వారా నేరుగా లబ్దిదారులకే మొత్తాలు పడుతున్నాయన్నారు. టిడిపి నాయకులు సంక్షేమ పథకాలు చూసి ఒర్వలేక ప్రజలను తప్పుదోవ పట్టించేవిధంగా, తప్పుడు ప్రచారాలు చేస్తు రాజకీయ ఉనికిని కాపాడుకుంటున్నారని తెలిపారు. టిడిపి నాయకులు ఎన్ని కార్యక్రమాలు చేసినా ప్రజలు 2024 ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమం త్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకలల డైరెక్టరు సునీత అమృత రాజు, వార్డు కౌన్సిలరు అనురాధ, మాజీ కౌన్సిలరు పుల్లమ్మ, భాస్కర్‌రెడ్డి, దాల్‌మిల్ అమర్, ఖాసీం, ముస్తాఫా, ఈశ్వర్‌రెడ్డి, కిట్టు, ప్రసాద్, వైసీపీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సి.యం.రిలీఫ్ ఫండ్ చెక్కులను.. పంపిణి చేసిన శాప్‌చైర్మన్

**నందికొట్కూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** సి.యం.రిలీఫ్ ఫండ్ కింద మంజూరు అయిన చెక్కులను శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదివారం లబ్దిదారులకు పంపిణి చేశారు. నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన గుండు మౌలాలి, కొత్తపల్లి మండలం ముసలమడుగు మహ్మద్‌జమాల్‌బాష గత కొంత కాలంగా అనారోగ్యానికి గురై చికిత్సలు పొందుతున్నారని వారికి సి.యం.రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం కింద రూ.2.40 లక్షలు మంజూరు అయ్యాయి. లబ్దిదారులు సిద్దార్థరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు యం.పి.పి. మురళీకృష్ణారెడ్డి, కొత్తపల్లి జడ్పీటిసి సోముల సుధాకర్‌రెడ్డి, యం.పి.టి.సి.నాగేశ్వరరావు, వైకాపా నాయకులు ఓంకార్‌రెడ్డి, సురేష్, మాభాష, దానమయ్య, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## మీబాధలు విన్నాను - సమస్యలు చుశాను - మీకు అండగా ఉంటాను

**- మాజీ మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా**

**నంద్యాల విద్య, డిసెంబరు 18, ప్రభాతవార్తః** అధికారంలోకి రాకముందు ఒకమాట వచ్చిన తరువాత మాటమార్చి మడమతిప్పం, మాట మార్చం అన్న నినాదానికి తూట్లు పొడిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టె రోజులు దగ్గరలో ఉన్నాయని మాజీమంత్రి, ఎమ్మెల్సీ ఫరూక్, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డిలు పేర్కొన్నారు. అదివారం అదిష్టానం పిలుపుమేరకు పట్టణంలోని కాంత్రినగర్‌లో నిర్వహించారు. క్రాంతినగర్ నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల బాధను విన్నాను, ప్రజల సమస్యలు చూశాను, మీకు అండగా ఉంటానంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక మహిళల అత్మగౌరవం మంటగలిసిందని అర్థరాత్రి కాదుగదా పట్టపగలే మహిళలు రోడ్లపై తిరగలేని పరిస్థితి వచ్చిందని దీనికి కారణం తాగుబోతులు పట్టపగలే రోడ్లపై విన్యాసాలుచేస్తుంటూ పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. అమ్మఒడి పేరుతో కొద్ది మంది మహిళలకు డబ్బు వేస్తు నాన్న బుడ్డి పేరుతో నకిలీ మద్యం మీద కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నవర త్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్ట రాష్ట్రాన్ని దివాళతీసిన జగన్ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజలు సొంత అస్తులను లాగేసుకుం టాడని అరోపించారు. ప్రజలకు కనీస సౌకర్యాలులేకపోగా పన్నులు పెంచి ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నా యన్నారు. పట్టణంలో టిడిపి చేసిన అభివృద్ధి తప్పా, శిల్పా హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి అధికారం లోకి వస్తుందని అందుకు కార్యకర్తలు, నాయ కులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హరిబాబు, ప్రభాకర్‌రెడ్డి, మధ న్‌మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ ఇడ, కొండారెడ్డి, వినయ్, వలి, రామిరెడ్డి, తిరుమలేషుడు, ప్రణవానందరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు మెరుగైన వైద్యం అందించాలి
**- మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు**

**ఆదోని, డిసెంబరు 18, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినీలకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు వైద్యులను కోరారు. ఆదివారం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆలూరు కస్తూరిబా విద్యార్థినీలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు కస్తూరిబా విద్యాలయంలో నీరుతాగి ఏడు మంది విద్యార్థినీలు అస్వస్థతకు గురయ్యారని తెలుసకున్నామని వారికి ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండ చికిత్సలు అందించాలని అందుకు తమవంతు సహాయ, సహకారం అందిస్తామని తెలిపారు. ఈయన వెంట నాయకులు బుద్దారెడ్డి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంట భరితం దుఖాణాల తొలగింపు..!

**శ్రీశైలంప్రాజేక్టు, డిసేంబర్18, ప్రభాతవార్త :** శ్రీశైలం ఆలయం ముందుగల పాత దుఖాణాల తోలగింపు ఉత్కంట భరితంగా మారింది. డిప్పులో పాల్గోని దుఖాణాలు దకి ్కంచుకున్నవారు పాత దుఖాణాలను ఖాళీ చేసి నూతన దుఖాణాలకు వెళ్లాలని దేవస్థానం పలుమార్లు దుఖాణాదారులకు తెలియపరచడం జరిగింది. దేవస్థానం చెపు ్తన్న మాటలను పెడ చెవిన బెడుతూ రోజుకో క్రొత్త హైడ్రామను రక్తికట్టించడం చర్చానీయాంశంగా మారింది. ముందుస్తుగానే దేవస్థానం వారు దుఖాణాదారులకు హెచ్చరికగా మంచీనీరు, విధ్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగింది. అయినప్పటికి దుఖాణాల తోలగింపును అడ్డుకోనే ప్రయత్నం చేయడం వివాద స్పదంగా మారింది. ఎట్టకేలకు దుఖాణాల తోలగింపును అదికారులు వేగవంతం చేయడం జరిగింది. ఈ నేపధ్యాంలోనే ఆదివారంనాడు పాత దుఖాణాల తోలగింపు ప్రక్రియలో దేవస్థానం అదికారులకు, దుఖాణాదారులకు మధ్య గంటల తరబడి వివాదం, ఆందోళన జరిగింది. మహిళలు రోడ్డు మీద బైటాయించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈక్రమంలోనే రోడ్డుపై బైటాయించిన దుఖాణాలకు సంబందించిన మహిళలకు దేవస్థానం అదికారులు సర్ది చేప్పే ప్రయత్నం చేసారు. కొద్దిసేపు జేసిపి వాహనంను ముందుకు సాగకుండా నిలువరించే ప్రయత్నం చేసారు. దేవస్థానం కోర్టు ఉత్తర్వులను అమలు పరుస్తూ, ఇచ్చిన గడువు దాటిపోవడంతో తోలగింపు ప్రక్రియను చేయడం జరుగుతుందని అన్నారు. దేవస్థానంకు దుఖాణాదారులు ఇచ్చిన మాటమేరకు కట్టుబడి ఉండాలని తెలియపరిచారు. దుఖాణాల తోలగింపు, వ్యాపారుల నడుమ నెలకోన్న వివాదం అంతా దేవస్థానం వీడియే, పోటో కేమేరాల దా ్వరా ఎప్పటికప్పుడు చిత్రికరించడం జరిగింది. కాగా వ్యాపారస్థులందరు క్షేత్రాబివృద్ధికి సహకరించాలని వారు కోరారు. దుఖాణాదారుల ఆందోళన చేసిన సమయంలో ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ప్రయాణంలో ఉండడంతో ఆందోళనకు దిగిన మహిళలు ఈఓ సంఘటన స్థలికి రావాలని నినాదాలు చేసారు. ఆందోళన, చర్చాల అనంతరం దేవస్థానం అదికారులు ఎట్టకేలకు నాలుగు దుఖాణాలను జేసిపి వాహనంతో తోలగింపును కోనసాగించారు. దుఖాణాదారులు పట్టుదలకు పోయి దేవస్థానం అబివృద్ధిని అడ్డుకోకుండా మిగత దుఖాణాల వారు కూడా తమ వస్తువులను ఖాళీ చేసి సహకరించాలని కోరారు. దుఖాణాల తోలగింపు మాత్రం కోనసాగింపు జరుగుతుందని వారు చెప్పారు. ఈ నేపధ్యాంలోనే ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న ప్రయాణం అనంతరం శ్రీశైలంకు చెరుకోని సాయంకాలం సమయంలో దుఖాణాల తోలగింపును పరిశీలించి క్షేత్రంలోని దుఖాణాదారులందరు పాత దుఖాణాలను స్వచ్ఛందంగా ఖాళీ చేసి సహకరించాలని వారు కోరారు. అదే విధంగా క్షేత్రాబివృద్ధిని అనుకరించి మాత్రమే ఈ విదానం కోనసాగుతుందని చెప్పారు. దేవస్థానం వ్యాపారస్థులకు అన్ని వేళల్లో సహకారంగానే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాదికారి శ్రీనివాసరెడ్డి, డిఈఈ నరసింహారెడ్డి, రెవిన్యూ పరవేక్షకులు అయ్యన్న, రెవిన్యూ ఇన్స్పేక్టర్ శ్రీనివాసులు, చీఫ్ సేక్యూరిటి అదికారి నరసింహారెడ్డి, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్, పిఆర్‌ఓ శ్రీనివాసరావు, దేవస్థానం సిబ్బంది, సర్కిల్ ఇన్స్పేక్టర్ దివాకర్‌రెడ్డి, ఎస్.ఐ లక్ష్మన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వలేని ప్రభుత్వం ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి

**బేతంచెర్ల,డిసెంబర్18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతాంగం రాత్రనకా పగలనకా శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇదేం ఖర్మ మనరా ష్ట్రానికి అని టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు ఉన్నం సుధాకర్‌లు అన్నారు.ఆదివారం పట్టణంలోని 1వ వార్డు నందు స్థానిక నాయకులు అంజాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకుంటున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు.తుఫాన్‌లకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పలు షరతులను పెట్టి రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నరన్నారు. రైతులు సాగుచేసేందుకు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నరన్నారు.పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతాంగం గగ్గోలు పెడుతుంటే ప్రభుత్వం ప్రకటనలతోనే సరిపెట్టుకోవడం సిగ్గుచేటన్నారు.మండలంలో చామంతి,ఉల్లి,టమోట సాగుచేసిన రైతులు గిట్టుబాటు ధరలేక పొలాల్లోనే పంటలను దున్నేస్తున్నరన్నారు.కనీసం పంట కోసేందుకు వచ్చిన కూలీలకు సైతం ఇచ్చేందుకు కూడా మార్కెట్ ధరలులేవని రైతులు వాపోతున్నర న్నారు. కందిపంట సాగుచేసిన రైతులకు వర్షాలులేక దిగుబడి లేదన్నారు.రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఏ వర్గాన్ని పట్టించుకోని ప్రభుత్వాన్ని ఇంటికి పంపి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేసే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలుచేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ బీసీసెల్ అధ్యక్షులు లోకేష్ గౌడ్,నియోజకవర్గం కార్యవర్గ సభ్యుడు మధుసూదన్ శెట్టి(సెటిల్‌మెంట్ శెట్టి), మాబాషా,రామవరం శివ,ఎస్సీ సెల్ అధ్యక్షులు గూటం శివ,ఆవుల రామకృష్ణ, జనార్ధన్, దుర్గా, కొలుములపల్లె రమేష్, నాగరాజు, జగదీష్, వెంగన్న,మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీల్లో మోసాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలి

**-కమిషనరుకు, ప్రిన్సిపల్ సెక్రెటరీకి విజ్ఞాపన చేసిన బిటిఎఫ్**

**నంద్యాల, డిసెంబరు 18, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఇటీవల బదిలీల జిఒ 187 జారీచేసిందని వాటిలో సవరణలు చేపట్టాలని 2017లో, 2020లో బదిలీల్లో మోసాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదుచేయాలని బహుజన టీచర్స్ ఫెడరేష్ జిల్లాశాఖ అధ్యక్షులు కొప్పెర సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం బిటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీల్లో ఏ పోస్టు కూడ బ్లాక్ చేయకూడదని, ఉపాధ్యాయ సంఘాల లీడర్లకు ఇచ్చే ప్రిపరెన్స్ పాయింట్స్ తొలగించాలని అన్ని శాఖల మాదిరిగా ఉపాధ్యాయులకు కూడ ఐదు సంత్సరాల సర్వీసు వారికి బదిలీ తప్పనిసరి చేయాలని, వివాహం కాని మహిళా ఉద్యోగులకు, విడాకులు తీసుకున్న మహిళా ఉద్యోగులకు, వితంతు మహిళా ఉద్యోగులకు ఇచ్చిన ప్రిఫరెన్స్, పాయింట్స్ తొలగించి వారి మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని కోరారు. 2017, 2020లో అనేక అవకతవకలు, మోసాలకు పాల్పడ్డారని వాటన్నింటిపైనా అర్జెడిలకు, డిఇఓలకు, కమిషనరుకు ఫిర్యాదులు చేశామని వారిపై చర్యలు తీసుకోవాలని అదేశించినప్పటికి డిఇఓలు చర్యలు తీసుకోవడం లేదని అరోపించారు. టీచర్లు మోసాలకు పాల్పడేవిధంగా సహరించిన హెచ్ఎం, ఎంఇఓలపై చర్యలు తీసుకోలేదని వారు అరోపించారు. చిన్నపాటి వైకల్యం కలిగిన వారికి ఇచ్చే ప్రిపరెన్స్ పాయింట్లు తొలగించాలి. చిటికెనవేలు, చూపుడు వేలు, చిన్నపాటి వంకర కలిగిన వారు 40 శాతం వికలాంగ సర్టిఫికెట్ పొంది విద్యాశాఖను మోసం చేస్తున్నారని అరోపించారు. సమావేశంలో జయపాలు, సంజీవరాయుడు, ఓబయ్యతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**- శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక**

**బనగానపల్లెరూరల్,డిసెంబర్18,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్తానిక ఆంజనేయస్వామి దేవాలయం నందు శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు.అలాగే పట్టణ,మండలంలోని ఆయా గ్రామాల బలిజ సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు.ఇందులో భాగంగా శ్రీ కృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం గౌరవాధ్యక్షులుగా సూరా రామసుబ్బయ్య,నీలి పుల్లన్న(బ్యాంకు పుల్లన్న),అధ్యక్షులుగా గోపిశెట్టి వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా బి.వెంకటయ్య(గోవిందిన్నె),కె.రవి(రామకృష్ణాపురం),జనరల్ సెక్రటరీగా నీలి శ్రీనివాసులు,జాయింట్ సెక్రటరీలుగా ఏ.శాంతనుడు,కూరాకుల సుబ్బారెడ్డి,(బనగానపల్లె) ,ట్రెజరర్‌గా నీలి రమేష్(పలుకూరు),సలహాదారుగా సూరా కిషోర్(బనగానపల్లె),కార్యవర్గ సభ్యులుగా పల్లె మనోహర్(బనగానపల్లె),సీనియర్ జర్నలిస్ట్ ఉప్పు రాజశేఖర్(బనగానపల్లె),జి.వి.కృష్ణ(బనగానపల్లె), కె.మధు(బనగానపల్లె),ఏ.రాముడు(భానుముక్కల),ఏ.కిట్టు(భానుముక్కల),సూరా కిషోర్(బనగానపల్లె), నామాల మహేష్(భానుముక ్కల),ఈశ్వర్ ప్రసాద్(బనగానపల్లె),నీలి ప్రభాకర్(బనగానపల్లె),యాగంటి శ్రీను(బనగానపల్లె),సంద్ర నారాయణ(బనగానపల్లె)అదే విధంగా మండలంలోని కొత్తపేట గ్రామ కార్యవర్గ సభ్యులుగా తోకల నారాయణ,తోకల హరి,కాపులపల్లె పానుగంటి వెంకటేశ్వర్లు,యనకండ్ల గోపిశెట్టి చిన్న వెంకటేశ్వర్లు,గోపిశెట్టి పగిడలయ్య,గోవిందిన్నె దూలం శంకర్‌రెడ్డి,బండికారి మధుసూదన్,బండికారి మనోహర్,దూలం బాల ఉసేనయ్య,బీరవోలు హోటల్ గుర్రెడ్డి,కూకట్ల పెద్దయ్య,కె.మద్దిలేటిస్వామి, రామతీర్థం మధు(పశువుల డాక్టర్),చెరువుపల్లె కోటపాటి సూర్యనారాయణరెడ్డి,కోటపాటి చిన్నపుల్లారెడ్డి, ఆదిరెడ్డి,నందవరం పూజారి వెంకటసుబ్బయ్య,శేఖర్,వెంకటాపురం ఓజ వెంకటసుబ్బయ్య,పిండి రాముడు,యాగంటిపల్లె సర్వన్నగారి నరసింహుడు,సాధుకొట్టం లోలాకుల శ్రీనివాసులు,బి.వెంకటేశ్వర్లు, మాదాసుపల్లె గాలి యాగంటిరెడ్డి,సంకటి కృష్ణారెడ్డి,పాతపాడు కాకి నాగరాజు,గాలి కుమార్‌స్వామి, జోలాపురం సాధనగిరి రామదాసురెడ్డి(వార్త ఇన్‌చార్జ్),బద్రి నాగేశ్వరరావు,పల్లె తిరుపతయ్య,క్రిష్ణగిరి డీలర్ ప్రసాద్,నీలి శంకర్,గోర్లగుట్ట భాస్కర్ బతుకన్న,ఏ.చిన్నడీలర్ మద్దిలేటిలను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బలిజ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు యోగా సాధనలో ప్రావీణ్యం పోందాలి..

**కర్నూలు క్రైమ్,డిసెంబర్,18,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి తమ జీవితంలో యోగ సాధనలో ప్రవీణ్ పొందితే మంచి ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉండవచ్చని ప్రముఖ న్యాయవాది శ్రీధర్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆవరణలోని యోగాహన నందు అవినాష్ యోగ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా స్థాయి శాప్ యోగ లీగ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయవాది శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆధునిక జీవితంలో యోగ అంతర్భాంగా చేసుకున్నప్పుడే మంచి ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.అనంతరం జిల్లా యోగ సంఘం తరపున అన్ని విదాలుగా ముందుంటామని అన్నారు.సీనియర్ యోగా కోచ్ సత్యనారాయణ మాట్లాడు తూ రాష్ట్ర క్రీడాశాఖ ప్రతిభ గల క్రీడాకారులను వెలికి తీసెందుకు లీగ్ పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు.అంతకుముందు లీగ్ లో రిజిస్టర్ కాబడిన వివిధ మండలాల నుంచి సుమారు 40 మంది క్రీడాకారులుప్రతినిత్యం వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యోగా సంఘం సభ్యులు ముంతాజ్ బేగం విజయ్ కుమార్ మునిస్దామి శ్రీనివాస్ కళ్యాణ్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలపై వైసీపీ అధిష్టానం .. పచ్చజెండా..!

**- రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యులు సంధ్యే విక్రమ్‌కు లైన్ క్లియర్...!**

**కోడుమూరు, డిసెంబర్ 18, ప్రభాతవార్త ః** గత దశాబ్ద కాలం నుంచి నిరంతరం ప్రజా సేవాకు అంకితమై ..,సామాజిక సేవే తన కర్తవ్యం అంటూ ప్రజలలో తానొకడిలా ప్రజాధరణ పొందుతున్న సంధ్యే విక్రమ్ రాష్ట్ర వైసీపీ అధిష్టానం దృష్టిలో పడినట్లు ఆ పార్టీలోని సీనియర్ నేతలు వెల్లడిస్తున్నారు. నిరంతరం సామాజిక సేవలతో పాటు పార్టీ బలోపేతంకు కృషి చేస్తున్న విక్రమ్ కుమార్‌కు వచ్చే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ స్థానం నుంచి బరిలో దింపేయోచనలో రాష్ట్ర వైకాపా అధిష్టానం నుంచి లైన్ క్లీయర్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. వైఎస్సార్సీపీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సంధ్యే విక్రమ్ గత పదేళ్ల నుంచి నియోజకవర్గ ప్రజలకు, వైకాపా పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు రెప్పపాటులో వారి ముందుండి నేను ఉన్నానని భరోసా ఇస్తూ, సంక్షేమం కోసం పాటు పడేవారిలో విక్రమ్ ఒకరని ప్రజల్లో నానుతున్నారు. అందుకే నేడు నియోజకవర్గంలోని కోడుమూరు,గూడూరు,సి.బెళగల్ గ్రామాల ప్రజలు బాసటగా నిలుస్తున్నారన్న విషయంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న పథకాలను నేరుగా ప్రజలకు అందించేందుకు తమ వంతు కృషిగా గ్రామాలను సంచరిస్తూ ప్రభుత్వ ఫలాలను ప్రజలకు అందించడంలో ముందుంటున్నారు. అంతేగాక నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధనరెడ్డి నాయకత్వాన నియోజక వర్గంలో మరో సారి వైకాపా గెలుపే ధ్యేయంగా పార్టీని ముందుకు తీసుకుపోయేందుకు క్యాడర్స్‌ను ఉత్తేజపరుస్తున్నారు. నియోజకవర్గంలో ఆయా గ్రామాలలో ప్రజలకు ఆరోగ్య సేవా కార్యక్రమాలపై ప్రత్యేక చొరవ చూపిస్తూ ఉచిత వైద్య శిబిరాలు,రక్తదాన శిబిరాలు,నిరుద్యోగ యూవకులకు ప్రైవేట్ పరంగా వారికి ఉపాధి అవకాశాలు కలి ్పంచిన సందర్భాలు ఉన్నాయి. గూడూరు మండలం గుడిపాడు గ్రామంలో పక్షపా తం వ్యాధితో బాదపడుతున్న వైకాపా కార్యకర్త రాముడి,అశోక్‌లకు స్వంత డబ్బులతో వైద్యం చేయించి ఆ కుటుంబానికి అప్పన్న హస్తం అందించారు. అలాగే సి.బెళగల్ గ్రామంలో మరుగుజ్జు లాలుభా షకు ఫించన్ రాక పోవడంతో అతనిని గుర్తించి ప్రభుత్వం నుంచి ఫించన్ సొమ్ము మంజూరు అయ్యే వరకు సంధ్యేవిక్రమ్ స్వంతంగా ఫించన్ సొము ్మను అందించి ఆ కుటుంబంలో వెలుగు నింపారని చెప్పవచ్చు.

**న్యాయరాజధాని కోసం నిరంతర పోరాటం ః** నియోజకవర్గంలోని కోడుమూరు,గూడూరు,సి.బెళగల్ మండలాలల్లో కర్నూలుకు న్యాయరాజధాని సాధన కోసం రాష్ట్రవైకాపా కార్యవర్గ సభ్యులు సంధ్యే విక్రమ్‌కుమార్ చేస్తున్న పోరాటాలకు ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇప్పటి వరకు నిర్వహించిన పోరాట కార్యక్రమాలకు జన స్పందన లభించడంతో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేసి కర్నూలుకు న్యాయరాజధానిని తీసుకువచ్చేందుకు విశ్రమించేది లేదని విక్రమ్ కుమార్ ఇది వరకే ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఏది ఎమైన కోడుమూరు నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలుగా వైకాపాకు చెందిన వారే ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే. అయితే రెండు దఫాలుగా గెలిచిన ఎమ్మెల్యేలు ఒక సారికే పరిమితం అవుతున్నారు. ఇదే ప్రామాణికంగా వచ్చే ఎన్నికలల్లో కూడా మరోక కొత్త వారిని రంగంలో దింపేందుకు వైకాపా అధిష్టానం యోచిస్తున్నట్లు సమాచారం.

# సర్కారిసేవగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్18,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్వఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

# ప్రజలను గాలికొదిలేసిన ప్రభుత్వం

**బేతంచెర్ల,డిసెంబర్18,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమాన్ని,అభివృద్ధిని ప్రభుత్వం గాలికొదిలేసి ప్రకటనలకే పరిమితమైందని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య అన్నారు.మండల పరిధిలోని ఆర్ బుక్కాపురంలో సర్పంచ్ తలారి నాగరాజు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచక,దమనకాండలను వివరించారు.ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఎస్సీ,ఎస్టీ కేసులు అంటూ బెదిరింపులకు గురిచేయడం రాష్ట్ర వ్యాప్తంగా చూస్తున్నదేనని ఆయన అన్నారు.ప్రజా సంక్షేమం,ఆర్థికాభివృద్ధి గాలికొదిలేసి తమ పబ్బం గడుపుకోవడమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందన్నారు.వీటన్నింటిని గమనించి రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పనిచేసే టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్రనాయక్,లక్ష్మన్న,గౌరవ సలహాదారుడు కాకర్ల తిరుమలేష్ చౌదరి,జాకీరుల్లా బేగ్,బుగ్గానిపల్లె రమేష్,ఫయాజ్,అంబాపురం సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,వెంకటేశ్వరగౌడ్,జీవన్ చౌదరి,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో టీడీపీ ఇన్‌చార్జి గౌరుచరిత



**ఓర్వకల్, డిశంబర్18, ప్రభాతవార్త ;** టీడీపీ సీనియర్ నాయకులు కమ్మ కర్ణాటకం చంద్రశేకర్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకల్లో టీడీపీ పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి గౌరు చరితారెడ్డి, టీడీపీ నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. వారికి పూలమాలలు, దుశ్శాలువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు విశ్వేశ్వరరెడ్డి, నంద్యాల పార్లమెంటు మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్‌ఖాజామియ్య, పాణ్యం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు విజేయుడు, పాణ్యం నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకులు జాకీర్ హుసేన్, హుసేన్ సర్కారు, మండల నాయకులు కృష్ణారెడ్డి, గోట్టిపాటి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు మధు తదితరులు పాల్గొన్నారు.

# మాలమల్లేశ్వరుడికి విశేష పూజలు

**హొళగుంద,డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పంపాస్వామి,మహేష్ స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన, మహామంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ,చిన్నపిల్లవాడు ఆడుతూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన అంగన్‌వాడీటీచర్‌కు సన్మానం

**వెల్దుర్తి ,డిసెంబర్18,ప్రభాతవార్త :** మండలంలోని మదార్‌పురం గ్రామంలో దాదాపు 25 సంవత్సరాలు అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తూ ఎమ్మిగనూర్ సూపర్‌వైజర్‌గా పదోన్నతి పొందిన బంట్రోతు రాధను ఆదివారం ఎంపిపి స్కూల్ ఆవరణలో విద్యార్థులు పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు.ఎటువంటి రిమార్కులు లేకుండా ఒకేచోట ఇన్ని సంవత్సరాలు పనిచేయడం సంతోషంగా ఉందని రాధ అన్నారు.అంగన్‌వాడీ పాఠశాలలో చదువుకున్న విద్యారులంతా ఇప్పుడు ప్రయోజకులు అయ్యారంటే తమ మొదటి గురువైన రాధమ్మ చలవేనన్నారు.వారు ఆమెను,ఆమె భర్త పెద్దన్నను సన్మానించి వారిచేతుల మీదుగా కేక్ కట్‌చేయించారు.

# నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్18,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి కర్ణాటక ధహార్‌వాడ్ వాస్తవ్యులు శివకుమార్ దంపతులు రూ.1,02,516/-లు విరాళముగా దేవస్థానం ఆదికారులకు ఆదివారంనాడు విరాళమును అందజేసారు.ముందుగా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు.తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

# వాటర్‌ట్యాంక్ నిర్మాణం కోసం భూమిపూజ

**పత్తికొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కనకదిన్నె గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వార విడుదలైన నిధులతో తాగునీటి సరఫరా కోసం గ్రామంలో ఆదివారం కోతిరాళ్ల గ్రామ సర్పంచ్ ఆంజనేయ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆంజనేయ మాట్లాడుతూ కనకదిన్నె గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా రూ.42లక్షల నిధులు మంజూరయ్యాయని వాటితో గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండ ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చేందుకు వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిపూజ చేయడం జరిగిందని అన్నారు. జలజీవన్ మిషన్,ఆదర్శ గ్రామం కనకదిన్నె ఎంచుకోవడానికి కృషి చేసిన సర్పంచ్ ఆంజనేయులుకు,ఎమ్మెల్యే మా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా గుర్తించినందుకు మా గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. వైసిపి నాయకులు కెఈ మధుసూదన్‌గౌడ్,గొల్ల రామాంజనేయులు,తలారి ఈరన్న,బోయ గిడ్డయ్య,చందోలి ఆదినారాయణ,గొల్ల శ్రీరాములు,హరిజన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చెర్లకొత్తూరుకు ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రాక

**వెల్దుర్తి,డిసెంబర్18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గోవర్ధనగిరి సచివాలయం పరిధిలోని చెర్లకొత్తూరు గ్రామంలో నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి వస్తున్నారని ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,వాలంటీర్లు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# క్లాప్ సాధనకు ప్రజల సహకారం ఎంతో అవసరం

**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 18, ప్రభాతవార్తః** రాష్ట్రంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణతో కూడిన ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) రూపొందించిందని ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని నగర పాలక సంస్థ అదనపు కమిషనరు పివి రామలింగేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అదేశాల మేరకు ఆదివారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కూడలి నుంచి గాయంత్రీ ఎస్టేట్, మోక్షగుండం విశేశ్వరయ్య కూడలి వరకు కర్నూలు నగర పాలక సంస్థ అధ్వర్యంలో నగరంలో చేపడుతున్న పారిశుద్ధ్యచర్యల మార్పు, ఇందుకు ప్రజలు చేపట్టాల్సిన విధానాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ సాధిద్దామంటూ నినాదాలు చేశారు. ఈసందర ్భంగా డిప్యూటి కమిషనరు ఎస్ వి రమాదేవి మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఇప్పటికే అన్ని ఇళ్ళకు మూడు రకాల చెత్తబుట్టల పంపిణి చేశామని ఆకుపచ్చ బుట్టలో తడి, నీలంరంగు బుట్టలో పొడి చెత్తను, ఎరుపురంగు బుట్టలో హానికరమైన వ్యర్థాలను వేసి మీ ఇంటివద్దకే వచ్చేపారిశుద్ధ్యకార్మికులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, మున్సిపల్ హెల్త్‌అఫీసరు విశేశ్వర్‌రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, టిపిఆర్వో వెంకటలక్ష్మీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజావలి, రాజు,రమేష్, మునిస్వామి,అనిల్, శ్రీనివాసుల, శివ, అంజనేయులు గౌడ్,మల్లిఖార్జున, శానిటరీ సెక్రెటరీలు జయరాజు, జయన్న, రఫియా, రెవిన్యూ అఫీసర్ జునైద్ ఆర్‌ఐలు వాజిద్, సాధిక్ బాషాలు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం హేమలత

**అవుకు,డిసెంబర్18,ప్రభాతవార్త:** ఎన్ఐటీలో సీటు రావడం మాటలు కాదు.ఎంతో కఠోర శ్రమ ఉంటే సీటు సంపాదించగలమని మేధావులు చెబుతుంటారు.అలాంటి ప్రతిష్ఠాత్మక జాతీయ సంస్థలలో అవలీలగా సీటు సంపాదించిన ఓ విద్యార్థి.హేమలత అనే విద్యార్థిని మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మౌలానా ఆజాద్ ఎన్ఐటీలో సీటు సాధించింది.ఎక్కడో మారుమూల గ్రామంలో జన్మించి జాతీయస్థాయిలో చదవడం మాములు విషయం కాదు.అవుకు పట్టణంలోని నిమ్మల వెంకటరమణ,నిమ్మల భాగ్యలక్ష్మి దంపతుల కుమార్తె నిమ్మల హేమలత ఈ ఘనత సాధించింది. చదువులో మొదటి నుండి ఈ విద్యార్థిని ముందు వరుసలో ఉండేది.హేమలత అవుకు పట్టణంలోని మదర్‌మోడల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో తన పదవ తరగతి పూర్తి చేసింది.పాఠశాలలో చదివే రోజుల్లోనే చదువులోను,ఆటల్లోను చాలా చురుకుగా పాల్గొనేది.ఒకసారి పాఠశాలలో చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన పరుగు పందెం పోటీలలో పరిగెత్తుతుండగా కిందపడిపోయింది.ఇది చూసిన తోటి విద్యార్థులు నవ్వారు.అది చూసిన హేమలత ఆత్మవిశ్వాసంతో తిరిగిలేచి పరిగెత్తి మొదటి విజేతగా నిలిచింది.ఇది చూసిన ఉపాధ్యాయులు,విద్యార్థులందరూ తనకున్న ఆత్మవిశ్వాసాన్ని మరియు సంకల్పాన్ని చూసి అభినందించారు.హేమలత తన పదవ తరగతి పూర్తి చేసుకున్న తరువాత విజయవాడలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ పూర్తి చేసింది.ఈ విద్యార్థిని అనంతరం ఎన్ఐటీలో ర్యాంకు సాధించి మధ్యప్రదే

# ఆకుమల్లలో కాటసాని మార్కు అబివృద్ధి పుంతలో తొక్కుతున్న ఆకుమల్ల

**ఆకుమల్ల(కోవెలకుంట్ల),డిశంబరు 18,ప్రభాతవార్త** చుట్టు కొండలు, ఏ పొలం చూసిన ఊభగడ్డితో ఎడారిగా కనిపిస్తు చివరకు తాగు నీటికి కూడా సరి అయిన వసతులు లేని అకుమల్లల్లో కాటసాని మార్కుతో నేడు అబివృద్ధి పుంతలు తొక్కుతుంది. వివరాల్లోవెళ్లి సంజామల మండలంలోని తక్కువ వర్షపాతము ఎటు చూసిప సుద్దబెలుకులు, ఊబగడ్డి మొక్కలతో ఏంటే అకుమల్ల గ్రామను యంయల్ఎ కాటసాని రొరవతో నేడు సశ్యశాల మలంగా మారుతుంది. ఎటు చూసిన వ్యవసాయ బోర్లతో పసిడి పంటలతో తులతూగుతుంది. నాగు ఊబగడ్డితో ఎడారి ఉంటే అకుమల్ల నేడు పచ్చిమిర్చతో అకుపచ్చ తోరణముగ మారింది. గ్రామముల నలుమూలల ఎటు చూసిన వ్యవసాయ బోర్లతో పచ్చని పూరుతో కళ కళాడుతుంది. ముఖ్యంగా యంయల్ఎ ఈ గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ చూపి జలశ్రీ కిదం గ్రామాని దత్తత తీసుకుని అబివృద్ధి పరచడముతో నేడు అకుమల్ల అకుపచ్చగా మారింది. ముఖ్యంగా సంజామల మండలంలో పేరుసోమల, నొస్సం, సంజామల, తర్వాత అతిపెద్ద గ్రామం ఎక్కువ ఓటర్లు ఉన్న గ్రామం ఇదే ఇక్కడి 2700 జనాబా ఉన్న గ్రామంల వైసిపి ప్రభుత్వం వచ్చిన మూడు సంవత్సరాల్లో ఏకంగా రూ 32కోట్లు ఖర్చు చేసి గ్రామాన్ని అబివద్ధి పతములో నడిపించారు. ఇందులో బాగంగా రైతోభరోసా కేంద్రము,పక్కాగృహాలు, జలకళకింద బోర్లు, ఇంటి స్థలాలు, రోడ్ల నిగర్మణము, స్కూలు భవనాలు,నాడు నేడు ఇలా దాదాపు 32కోట్లు ఖర్చు చేశారు. ఇందులో బాగంగా రైతు భరోసా కేంద్రానికి రూ 20.68కోట్లు,వైయస అర్ పించను కానుక కింద రూ 1.18కోట్లు, వైయస్అర్ అసరా కింద రూ 43లక్షలు, జగనన్న విద్యాదివెన కింద రూ 53లక్షలు, వైయస అర్ సున్నావడ్డీ కింద రూ 23లక్షలువయస్అర్ చేయూతకింద రూ 83లక్షలు, వైయస అర్ నేస్తం కింద రూ 4.65లక్షలు, వాహనమిత్ర కింది రూ 27వేలు, కాపు నేస్తం కింద రూ 1.86లక్షలు, పంటల నష్టం కింద రూ 5.48లక్షలు, జగనన్న తోడు కింది రూ 81వేలు, వైసిపి ప్రభుత్వం హాయములో ఖర్చు చేసిఎడారిగా ఉన్న అకుమల్లను అకు పచ్చగా మార్చారు.

# వైసిపి బెదిరింపులకు భయపడేది లేదు

**– పోలిస్ వ్యవస్థకు చెడ్డపేరు తెస్తున్న కొంతమంది అధికారులు**
**– మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి**

**మంత్రాలయం,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిడిపి నాయకులను బెదిరిస్తున్న వైసిపి పార్టీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని టిడిపి నాయకులు,మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు.ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో టిడిపి పార్టీ ఇంచార్జ్ బ్రహ్మారెడ్డి ఇదేంఖర్మ కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న సమయంలో వైసిపి నాయకులుబ్రహ్మారెడ్డిపై దాడి చేయడం చాలా దారుణమన్నారు.వైసిపి నాయకులు బెదిరించి,భయపెట్టి,దారుణంగా కొట్టారన్నారు.టిడిపి పార్టీ కార్యాలయాన్ని తగలబెట్టి దారుణంగా ప్రవర్తించడం ఘోరమన్నారు.కళ్ళముందు ఇంత ఘోరం జరుగుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో వ్యవస్థలు పనిచేయడం లేదని విమర్శించారు.పోలిస్ వ్యవస్థలో కొంతమంది అధికారుల తీరుపట్ల మొత్తం వ్యవస్థకే చెడ్డపేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దాడిచేసిన వారిపై కాకుండా దెబ్బలు తిన్నవారిపై కేసులు నమోదు చేయడం పోలీసుల తీరు ఎలా ఉందో అర్థమౌతుందన్నారు.గతంలో ఎన్నడూ లేనంతగా దాడులు పెరిగాయన్నారు.ఇప్పటికైనా వైసిపి నాయకులు కక్ష్యసాధింపు దాడులు మానేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,ఎల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు

**–పట్టణంలో బోర్డులకు రేడియమ్ స్టిక్కర్లు ఏర్పాటు**

**నంద్యాల, డిసెంబరు 18, ప్రభాతవార్తః** జిల్లా కేంద్రమైన నంద్యాలలో వాహనాల రద్దీ పెరిగిన దృష్ట్యా వాహనదారరులు ఎక్కడపడితే అక్కడ వాహనాలు పార్కుచేస్తు ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న దృష్ట్యా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఇచ్చిన అదేశాల మేరకు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి అనుమతితో చర్యలు తీసుకుంటున్నట్లు పట్టణ ట్రాఫిక్ సిఐ పి నరేష్‌బాబు తెలిపారు. ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయాల్లో వాహనాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బోర్డులకు రేడియం స్టిక్కరింగ్‌లు ఏర్పాటు చేశారు. పద్మావతీ జంక్షన్, ఎస్‌బిఐ ఎటిఎం, ఐటిసి, బొగ్గులైన్ తదితర ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేశారు. పల్లెల నుంచి వివిధ రకాల పనుల నిమిత్తం మోటార్‌సైకిళ్ళపై పట్టణానికి చేరుకుంటున్నారని వీరందరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ప్రత్యేక నిబందనలు ఏర్పాటు చేశామన్నారు. వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారని వాటి వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పోలీసులు నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాలను పార్కుచేయాలని పేర్కొన్నారు. ఎక్కడంటే అక్కడ పారి ్కంగ్ చేసే వాహనానలు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. పట్టణంలో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్‌ను వన్‌వేలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బైర్మల్ వీధి, బంగారు అంగళ్ల వీధుల్లో వన్‌వేలు ఏర్పాటు చేశామని ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# ఈనెల 24 రాయలసీమ జోనల్ గ్రేస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్

**– కాటసాని ఓబుళరెడ్డి**
**– కీ.శే.కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహణ**

**బనగానపల్లె,డిసెంబర్18,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో ఈనెల 24వ తేది స్వర్గీయ కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయలసీమ జోనల్ గ్రేస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా కాటసాని ఓబుళరెడ్డి మాట్లాడుతూ ఈనెల 24వ తేదిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా రాయలసీమ జోనల్ గ్రేస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించడం జరుగుతుందని అంతేకాకుండా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మొదటి బహుమతిగా రూ.1,00,000లను,రెండవ బహుమతిగా రూ.50వేలను అందించడం జరుగుతుందన్నారు.ఈ టోర్నమెంట్‌కు రాయలసీమ ప్రాంతానికి చెందిన క్రికెట్ జట్లు మాత్రమే పాల్గొనాలన్నారు.ఈనెల 23వ తేది వరకు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనేటి దుర్గా,సుదర్శన్‌రెడ్డి,కటికవానికుంట మోహన్‌రెడ్డి,అత్తార్ అఖిల్,నీలి శివకృష్ణ,ఆస్థాన కమార్,జాకీర్,సుదర్శన్ శాస్త్రి,మమ్మదా,ఫెరోజ్,కాటసాని ఓబుళరెడ్డి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.వివరాలకు శివ సెల్: 9493786057,సుదర్శన్ సెల్: 9440157156,దుర్గా సెల్: 9000101190లను సంప్రదించాలన్నారు.

# కోతులు బాబోయ్...కోతులు బాబోయ్...

**–మనషు ్యలపై దూకుతున్న కోతులు – పట్టించుకొని మున్సిపల్ సిబ్బంది**

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 18, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణంలో కోతులు, కుక్కలు, పందులు, అవులతో పట్టణ ప్రజలు నానా అగచాట్ల పడుతున్నారు. ఏవరు పట్టించుకోకపోవడంతో సైర్యవిహారం చేసు్తన్నాయి. అధికారులు పందులను తరిమేశామని, కుక్కలను వ్యాక్సిన్ వేశామని, కోతులను పట్టామని చెప్పుకోవడమే తప్పా అచరణలో అమలు కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని సాయిబాబానగర్, ఎన్ఆర్ టవర్, దేవనగర్, ఎంపీ ఇంటి పరిసరాల్లో, ఎన్‌జిఓ కాలనీల్లో, బ్యాంకు కోచింగ్ కేంద్రం వద్ద కోతులు ప్రజలను బేంబేలెత్తిస్తున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదంటున్నారు. బ్యాంకు కోచింగ్ ప్రాంతంలో చిన్నారులను, మహిళలను భయపెట్టిస్తున్నాయి. కిరాణసామానులు చేతిలో తీసుకెళ్లితే దగ్గరకు వచ్చి లాక్కెళ్లుతున్నాయి. దీంతో మహిళలు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని రోడ్లలో డివైడర్లను ఏర్పాటు చేసినప్పటికి రోడ్డుపైనే జంతువులు పడుకొని వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సాయిబాబానగర్ ప్రాంతానికి చెందిన ఒక మోటార్‌సైకిల్ వస్తు పడుకొన్న అవును చూడకుండా తగలడంతో తీవ్రగాయాలు అయి ప్రభుత్వాసుపత్రిలో చేరిన సంఘటనలున్నాయి. మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకొని పట్టణంలోని అవులు, పందులు, కోతుల బెడదను తొలగించాలని కోరుతున్నారు.



# బీసీ రాజారెడ్డిది బహు దొడ్డ మనస్సు

**– 10వ తరగతి విదా ్యర్థులకు ప్రతిభ పురస్కారాలు**
**– మండలస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే రూ.15వేలు పారితోషకం,మెమొంటో**
**– పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే రూ.5వేలు పారితోషకం,మెమొంటో**

**బనగానపల్లెరూరల్,డిసెంబర్18,ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులు ఫలితాల్లో మండలస్థాయిలో,పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేయనున్నట్లు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు.ఆదివారం స్థానిక బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు ప్రతిభ పురస్కారాలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా తల్దిదండ్రులైనా కీ.శే.బీసీ గుర్రెడ్డి,బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం 2022-2023 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి ఫలితాల్లో మండలస్థాయి,పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలతోపాటు పారితోషకం అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,జిల్లా పరిషత్ పాఠశాలలు,కస్తుర్బా గాంధీ పాఠశాలలు,ఏపీ మోడల్ స్కూల్,ఉర్దూ పాఠశాలలు మొత్తం 54 పాఠశాలల్లో చదువుతూ పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఈ ప్రతిభ పురస్కారాలను అందజేస్తామన్నారు.ఇందులో భాగంగా పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.5వేలు పారితోషకంతోపాటు మెమొంటో,మండలస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.15వేలు పారితోషకంతోపాటు మెమొంటో అందజేసి సత్కరిస్తామన్నారు.బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని బనగానపల్లె,కోవెలకుంట్ల,అవుకు,కొలిమిగుండ్ల,సంజామల మండలాలకు చెందిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అదే విధంగా 2021-22 విద్యా సంవత్సరం నుండి ఈ ప్రతిభ పురస్కారాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆయన తెలిపారు.విద్యార్థులు కూడా ఇష్టపడి,కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన అన్నారు.ఎంతో మంది నిరుపేద కుటుంబంలో జన్మించిన నిరాశ,నిస్పృ చెందకుండా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకున్నరన్నారు.కృషితో నాస్తి దుర్భిక్షం అనే సిద్దాంతంతో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం,ఇన్ఫోసిస్ అధినేత సుధా నారాయణమూర్తి,ఐపీఎస్ అధికారి మధుసూదన్‌రెడ్డి లాంటి వారు ఎంతో మంది పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించి ఎందరికో మార్గదర్శకులుగా వారు నిలిచారన్నారు.ప్రతి విద్యార్థి అలాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రతిఒక్కరికి చదువు ఎంతో అవసరమని ఉన్నత చదువులు అభ్యసించడం వల్ల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవచ్చునని ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి సూచించారు.పదవ తరగతి విద్యార్థులందరూ బాగా చదువుకోని మంచి ఫలితాలు సాధించాలని ఆశిస్తూ,ముందస్తుగా ఈ సమాచారం తెలియజేయడమైందని బీసీ రాజారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో ఐ.ఎన్.పక్కీరారెడ్డి,రిటైర్డ్ హెచ్ఎం సుధాకర్‌రెడ్డి,బొట్టు మహేశ్వరరెడ్డి,గోకులదిన్నె మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# మధు హాస్పిటల్ వైద్యశిబిరానికి విశేష స్పందన

**– 213మంది రోగులకు ఉచిత వైద్యం – 8మందిని ఆదోనికి రెఫర్**

**హొళగుంద,డిసెంబరు 18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని ఎంపిపి కన్నడ స్కూల్‌లో ఆదివారం మధు హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని ఎంపిపి తనయుడు ఈసా,బోర్డు అడ్వైజర్ చైర్మన్ కుమారస్వామి,మధు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ సునీల్‌కుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధు హాస్పిటల్ ఆదోనిలో గుండెకు స్టంట్, కిడ్నీ సంబంధిత ఆపరేషన్లు,హిర్నియ ఆపరేషన్లు,సైకాలజిస్టు,జనరల్ సర్జన్, యురాలజిస్టు,గైనికాలజిస్టు, గ్యాస్ట్రోలజిస్టు,మెటోలజిస్టు,ఆర్థ్రాలజిస్టు,పురుష వంధ్యత్వం సమస్యలు,ప్రొస్టేట్ గ్రంధి మరియు ప్రొస్టేట్ క్యాన్సర్ సమస్యలు, పిల్లల్లో యూరిన్ ఇన్‌ఫెక్షన్ సమస్యలు,కిడ్నీవాపు సమస్యలు,డయాలసిస్ సమస్యలు,గర్భకోశ సమస్యలు,థైరాయిడ్ సమస్యలు,అండాశయం,రొమ్ము సమస్యలు తదితర అన్ని రకాల వ్యాధులకు మెరుగైన చికిత్సను అందిస్తామన్నారు. 24గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఆదోని పరిసర ప్రాంతంలో మధు ఆసుపత్రి చాలా పెద్ద ఆసుపత్రి అన్నారు. 2023జనవరి నుండి ఆరోగ్యశ్రీ కార్డు కూడ అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే హొళగుందలో వ్యాధులతో భాదపడుతున్న వారికి డాక్టర్ బి అనిల్‌కుమార్ జనరల్‌సర్జన్,డాక్టర్ వై లక్ష్మీ స్త్రీవ్యాధి నిపుణులు 213మంది రోగులకు వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందచేశారు. ఇందులో 8మందిని ఆదోనికి రెఫర్ చేశారు.

# రాష్ట్ర మహాసభల గోడపత్రికలు విడుదల

**హొళగుంద,డిసెంబరు 18,ప్రభాతవార్త :** ఏబివిపి నాయకులు లక్ష్మణ్ ఆద్వర్యంలో ఆదివారం స్థానిక జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ నందు ఏబివిపి 41వ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఏబివిపి రాష్ట్ర మహాసభలు కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు మాంటిసోరీ హైస్కూల్ నందు ఈనెల 23,24,25వ తేదీల్లో జరుగుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏబివిపి కార్యకర్తలు,నాయకులు,విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థితి మరియు విద్యారంగ స్థితిపై పలు తీర్మాణాలు ప్రవేశపెట్టి ఆమోదించి రాష్ట్రంలో ఏబివిపి తరుపున ఉద్యమాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు గాది,మారి,సిద్దలింగ,ఎం గాది,కార్తీక్ తదితరులున్నారు.

# వివాహ వేడుకకు హాజరైన మాజీ మంత్రి కోట్ల

**పత్తికొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త :** తుగ్గలి మండలం కోతికొండ గ్రామానికి చెందిన బ్రహ్మానందరెడ్డి కుమారుడి వివాహ వేడుకకు మాజీ కేంద్రమంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈయనతో పాటు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి,ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి,పెండేకల్ భాస్కర్‌రెడ్డి,కోతికొండ వెంకట్‌రెడ్డిలు హాజరయ్యారు.

# నేడు కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 18, ప్రభాతవార్తః**

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకించి వాటిని పరిష్కరించేందుకు జిల్లా కేంద్రమైన నంద్యాలలో వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం సోమవారం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని జిల్లాస్థాయి అధికారులందరు స ్పందన కార్యమ్రానికి హాజరుకావాలన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధాతదంగా స ్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

# విద్యార్థినీలకు ఇబ్బందులు తలెత్తకుండ చూడాలి

**– టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య**

**ఆలూరు,డిసెంబరు 18,ప్రభాతవార్త :** ఆలూరు కస్తూరిబా పాఠశాలలో ఉన్న విద్యార్థినీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వడ్డే పెద్దయ్య అన్నారు. ఆదివారం కస్తూరిబా పాఠశాలను సందర్శించి విద్యార్థినీల అస్వస్థతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండ చూడాలని జిల్లా చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ తాలుక అధ్యక్షులు సిద్దప్ప,ప్రధాన ప్రధాన కార్యదర్శి మనోహర్ యాదవ్,ఆస్పరి మండల అధ్యక్షుడు రాఘవేంద్ర,హొళగుంద మండల అధ్యక్షుడు నాగరాజులు పాల్గొనా ్నరు.

# జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని సాదిద్దాం

**నందికొట్కూరు,డిసెంబర్ 18,ప్రభాతవార్త:**

పెట్టుబడిదారు సమాజాన్ని కూల్చివేసి జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించాలని సి.పి.యం.పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం స్తానిక పార్టీ కార్యాలయంలో పి.పక్కీర్‌సాహెబ్ అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతు బ్రిటిష్ వలన పాలకుల నుండి భారతదేశానికి విముక్తి లభించిన నేడు పాలిస్తున్న బూర్జువా, భూస్వామ్య ప్రభుత్వాలు కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా నేటి కేంద్రంలోని బిజేపి, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం ప్రజలపైన విచ్చలవిడిగా పెట్రోలు, డీజిల్ వంటగ్యాస్, విధ్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, నీటిపన్ను, చెత్తపన్నులు అంటు విపరీతంగా ప్రజలపై భారాలు మోపుతు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ రంగాలను విచ్ఛిన్నం చేసి ప్రైవేట్ రంగాలను ప్రోత్సాహిస్తున్నారని, నేటి పెట్టుబడిదారు సమాజంలో రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగుం,ఆకలి చావులు, అత్యాచారాలు, దళాతులపై దాడులు పెరిగిపోతున్నాని, ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా భారతదేశంలో జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించేందుకు కార్మిక వర్గం నాయకత్వంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులను ఐక్యం చేయాలని, అందుకోసం సిపియం పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో సి.పి.యం.నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, పి.వేంకటేశ్వర్లు, ఓబులేష్, వి.శ్రీనువాసులు, రజిత, ఈశ్వరమ్మ, గోపాలక్రిష్ణ, ఆంజినేయులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిఏసియస్ నందు ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

**దేవనకొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త :** నేడు దేవనకొండ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు నిర్మించిన పిఏసిఎస్ ఫంక్షన్ హాల్,అగ్రి అవుట్‌లెట్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం చేస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు యం లక్ష్మీదేవమ్మ,సొసైటీ సిఈఓ రహంతుల్లాలు ఆదివారం విలేకర్లకు తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు,సొసైటీ మెంబర్లు,రైతులు హాజరు కావాలని కోరారు.

# నందివర్గం గ్రామంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

## - టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం..

**బనగానపల్లెరూరల్,డిసెంబర్18, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.అదే విధంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ రా ష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు.అదే విధంగా వైసీపీ అధికారంలోకి వచ్చాక పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు,వంట గ్యాస్,విద్యుత్ చార్జీలు,ఇంటి పన్నులు,ఆర్టీసీ చార్జీలు అన్నింటి పై చర్చించి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలు ఎలా ఉండేవారో ఇప్పటి ఈ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎన్ని కష్టాలు పడుతున్నారో ప్రజలను అడిగి తెలుసు కోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందన్నారు. అదే విధంగా నాడు పాదయాత్రలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి అమ్మఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక కేవలం ఇంట్లో ఒకరికి మాత్రమే నిబంధనల పేరుతో ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వమని చెప్పి రైతులను గాలికొదిలేశారన్నారు.అదే విధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నరన్నారు.అలాగే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎక్కడా కూడా అభివృద్ధి జరగలేదన్నారు.అదే విధంగా గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అదిఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రాబోయే 2024లో జరిగే ఎన్నికల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే తెలుగుదేశం పార్టీకి ఓటువేసి మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలకు తెలిపారు. పాదయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు అని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక ప్రజలలోకి వెళ్లలేక పరదాల చాటును తిరుగుతున్నారన్నారు. అలాగే టీడీపీ ప్రభుత్వంలో రైతులకు సబ్సిడీ విత్తనాలు,ఎరువులు,డ్రిప్ ఇరిగేషన్, పైపులు అందించిన ఘనత నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు.ఇప్పుడున్న రైతుభరోసా కేంద్రాల వల్ల రైతులకు ఎటువంటి సహాయాలు అందడంలేదన్నారు.అదే విధంగా ఈ ప్రభుత్వం ప్రజాధనాన్ని వారి పబ్లిసిటీ కోసం వృథా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి,జిల్లెల్ల రాజశేఖర్‌రెడ్డి, అంబాల రామకృష్ణారెడ్డి,టీడీపీ యువనాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి,టీడీపీ ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్,గ్రామ నాయకులు ఈశ్వరయ్య, ఉమామహేశ్వరరావు,ఎంపిటిసి వెంకటయ్య, కాట్రెడ్డి శేషారెడ్డి,షేక్ జమాల్ బాషా, మహబూబ్ సాహెబ్,వెంకటేష్ నాయక్, శేఖర్,సుబ్బరాయుడు,అదే విధంగా వార్డు మెంబర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,బూత్ ఇన్‌చార్జ్‌లు,యూనిట్ ఇన్‌చార్జ్‌లు,సెక్టన్ ఇన్‌చార్జ్‌లు,మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,బీసీ అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎపీడబ్ల్యుజేఎఫ్ నగర కమిటీ ఎన్నిక..

**కర్నూలు నూ యసిటి, డిసెంబరు 18, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) కర్నూలు నూతన నగర కమిటీ ఎన్నిక ఆదివారం కలెక్టరేట్ డ్వామా సమావేశం భవనంలో జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి చిన్నరామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి మద్దిలేటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కెబి శ్రీనివాసులు, గోరంట్లప్ప, జిల్లా ఉపాధ్యక్షులు బసప్పలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తు జర్నలిస్టుల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేస్తుందన్నారు. రాష్ట్రంలోఅతిపెద్ద జర్నలిస్టు సంఘంగా ఏపీడబ్ల్యుజెఎఫ్ ఉందని అందుకు ప్రతి జర్నలిస్టు యొక్క పాత్ర ఎంతగానో ఉందన్నారు. నగర అధ్యక్షులుగా శివకుమార్, నగర ప్రధాన కార్యదర్శిగా నాగేంద్ర, కోశాధికారిగా నజీర్‌బాషా, ఉపాధ్యక్షులుగా విద్యాసాగర్, సునీల్‌కుమార్,రమేస్ సహాయ కార్యదర్శులు రమేష్, చంద్రమోహన్, శ్రీరాములు, ఈసి మెంబర్లుగా కానాల జయబాబు, వెంకటేష్, శ్రీరామ్ అభిలాష్ నాగరాజు, మధుబాబు గంగాదర్, సుంకన్నలను ఎన్నుకున్నారు.

## ప్రజలను నిలువునా మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

**: మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి**

**కౌతాళం, డిశంబర్18, ప్రభాతవార్త ;** ప్రజలను వైసీపీ ప్రభుత్వం నిలువునా మోసం చేసిందని, అభివృద్ధిని మరిచిపోయిందని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండలం లోని హాల్వి గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జి అడివప్పగౌడ్ ఆధ్వర్యంలో 'ఇదేం కర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు వైసీపీ గుండాలు పెట్రేగిపోతున్నారని, అధికారం ఉంది కదా అని టీడీపీ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. విపరీతంగా నిత్యావసర ధరలు పెంచుతూ అన్నివర్గాల నడ్డి విరుస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధిని, రోడ్ల అభివృద్ధిని మరిచిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి సాధ్య పడిందన్నారు. ప్రజలు చంద్రన్న రాజ్యాన్ని కోరుకుంటున్నారని, వచ్చే 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాన్రు.

## నేడు దేవనకొండకు మంత్రి జయరాం రాక

**దేవనకొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త :** నేడు మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన కళ్యాణ మండపం మరియు షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరులు దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,ఆలూరు వైసిపి ఇంచార్జ్ నారాయణ స్వామిలు విచ్చేయనున్నట్లు జడ్‌పిటిసి రామకృష్ణ, మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి లక్ష్మీదేవిలు ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. కావున దేవనకొండ మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మహిళలు,వార్డుమెంబర్లు,బూత్ కమిటీ మెంబర్లు,అభిమానులందరు హాజరు కావాలని కోరారు.

## మాచర్ల ఘటనకు ఎస్పీ, ఎడిజి బాధ్యత వహించాలి

**- మాజీ ఎమ్మెల్యే భూమా**

**నంద్యాల, డిసెంబరు 18, ప్రభాతవార్తః** గుంటూరు జిల్లా మాచర్ల దమనకాండకు ఆ జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఇంటలిజెన్స్ ఎడిజి సీతారామాంజనేయులు బాధ్యత వహించాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మాచర్లలో ప్రశాంతంగా ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే కార్యకర్తలపై తురక కిశోర్ దాడికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ఒకపథకం ప్రకారం టిడిపి కార్యకర్తల ఇళ్ళల్లో కార్డాన్ చర్చ్ నిర్వహించి ఆయుధాలు లేవని తెలిశాక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అధ్వర్యంలో వైసీపీ మూక దారుణకాండకు దిగిందన్నారు. మాచర్లలోనే 16 మంది ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలపై హత్యాకాండ చేశారని భూమా అరోపించారు. టిడిపి నేతలను హత్యచేసినవారికి నజరానగా పదవులు ఇవ్వడం జగన్‌రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. మీ విధ్వంసకాండ హత్యకాండలు మరింతోకాలం సాగవని వైసీపీ పార్టీని ప్రజలు బొందపెట్టెరోజులు దగ్గరలో ఉన్నాయని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీమఠం భోజన శాలను తనిఖీ చేసిన పీఠాధిపతి

**- భోజనంలో నాణ్యతను పాటించాలని ఆదేశం - వివిధ సెక్షన్లు తనిఖీ**

**మంత్రాలయం,డిసెంబర్ 18,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో భక్తులకు ఉచితంగా అమలు చేస్తున్న భోజనాన్ని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.భోజనం తయారు చేస్తున్న వంటశాల వద్దకు స్వయానా వెళ్ళి భోజనం నాణ్యతగా వండుతున్నారో లేదో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం అన్నపూర్ణ భోజనశాల వద్ద భక్తులు భోజనాన్ని పరిశీలించారు.శ్రీమఠం ఆధ్వర్యంలో భక్తులకు అందిస్తున్న ఉచిత భోజనం ఎలా ఉందంటూ భక్తులను విచారించారు.భక్తులకు అందిస్తున్న భోజనం బాగా రుచికరంగా ఉందంటూ భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా శ్రీమఠం స్టోర్ రూంను పరిశీలించారు. వంట సరుకుల స్టాకు వివరాలను ఇంఛార్జ్‌ను అడిగి తెలుసుకున్నారు.శ్రీమఠం ఆధ్వర్యంలో భక్తులకు అందిస్తున్న ఉచిత సేవల్లో ఎటువంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం శ్రీమఠంలోని వివిధ సెక్షన్లను తనిఖీ చేశారు.వీరివెంట శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాస రావు తదితరులు ఉన్నారు.

## విద్యార్థినీలకు మెరుగైన వైద్యం అందించండి

**- ఆలూరు వైకాపా గుమ్మనూరు నారాయణస్వామి**

**ఆలూరు,డిసెంబరు 18,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో అస్వస్థతకు గురైన నలుగురు విద్యార్థినీలకు మెరుగైన వైద్యం అందించాలని ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారిణి సునీత,సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి గోపినాథ్ మరియు ఎంఈఓ కోమలాదేవి,తహశీల్దార్ మల్లికార్జునలు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వంటగదులు,ఆర్‌ఓ ప్లాంట్,సింటెక్స్ ట్యాంక్‌లను వారు పరిశీలించారు. అలాగే విద్యార్థులందరికి వైద్యులు మారుతికుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ హాస్టల్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండ వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థినీలను తమ పిల్లలు అనుకుని కంటికి రెప్పలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆదోని ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఒక బోరు అవసరముందని మంత్రి జయరాం సహకారంతో బోరు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,మండల కన్వినర్ వీరేష్,వైస్ ఎంపిపి భర్త శ్రీధర్,ఉప సర్పంచ్ రవి,కోఆప్షన్‌సభ్యులు భాష తదితరులున్నారు.

## నేడు నంద్యాల్లో మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి కార్యాలయం ఏర్పాటు

**నంద్యాల, డిసెంబరు 18, ప్రభాతవార్తః**

జిల్లా కేంద్రమైన నంద్యాలలో రాజకీయం రసవత్త రంగా మారనుంది. వివిధ పార్టీల నాయకులు జిల్లా కేంద్రమైన నంద్యాల్లో కార్యాలయాలు ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే జిల్లా పరిధిలోని పలు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు కార్యాలయాలు ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం నంద్యాల మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి సారధ్యంలో నూతన కార్యాలయం కరెంటు ఆఫీసు ఎదురుగా ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఈనూతన కార్యాలయం ఉపయోగపడుతుందని కుమారులు గంగుల ఫణికృష్ణారెడ్డి, గంగుల భరత్ కుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. గ్రేటర్ రాయలసీమ ఒకబాట అని ఒకనాటి ఖ్యాతి అని, ఒక చారిత్రిక సామ్రాజ్యమని కానీ నేడు అన్ని కోల్పోయిన రాజధాని, అత్మగౌరవం, నీళ్లు, అభివృద్ధి ఫలాలు దూరమయ్యాయని అలనాటి ఉనికి, వైభోగం, చారిత్రిక నేపథ్యం, అత్మగౌరవం తిరిగి సాధించేదిశగా అంకురార్పన కోసమే ఈకార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తన అనుచరులను, పాతకాపులను ప్రతిఒక్కరికి ఫోన్ ద్వారా అహ్వానం అందించారు. కార్యాలయం ప్రారంభంతో రాజకీయ వేడి రగులుకుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

## టిడిపితోనే పేదలకు న్యాయం

**- ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో కెఈ శ్యాంబాబు**

**పత్తికొండ,డిసెంబరు 18,ప్రభాతవార్త :** టిడిపితోనే పేదలకు న్యాయం జరుగుతుందని పత్తికొండ నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని గరీబ్ నవాజ్ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో పేదప్రజలకు రేషన్‌తో పాటు దసరా,ఉగాది,సంక్రాంతి,రంజాన్,క్రిస్మస్ పండులకు సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా,క్రిస్మస్ కానుక కిట్లు ఉచితంగా అందించేవారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఇలాంటి కానుకలు ఎత్తివేయటమే కాకుండ అర్హులైన ఎందరో పేద ప్రజల రేషన్‌కార్డులు సైతం రద్దు చేసి నోట మన్ను కొట్టారన్నారు. ముస్లిం పేద కుటుంబాలలో ఆడపిల్లలకు వివాహం జరిపిస్తే షాదీ ముబారక్ పేరిట రూ.50వేల దాకా ఆర్థిక సహాయం చంద్రబాబు అందించే వారన్నారు. అలాంటి పథకం పేదలకు అందకుండ పదవ తరగతి ఉత్తీర్ణత అడ్డుపెట్టి పథకాన్ని నిలిపివేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇలాంటి ఎన్నో పథకాలను నిబంధనల పేరిట ఎత్తివేసి జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల నోట మన్ను కొట్టారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు మార్కెట్ యాడు చైర్మన్ కానాలకామేశ్వరమ్మ ప్రమాణస్వీకారము

**కోవెలకుంట్ల,డిశంబరు 18,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మార్కెట్ యాడు చైర్మన్‌గా ఎన్నికైన కానాలకామేశ్వరమ్మ నేడు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారము చేస్తున్నారని సెక్రటరీ మురళీధరరెడ్డి చెప్పారు. అదివారము అయన విలేకర్లతో మాట్లాడుతు గతంలో యాడు చైర్మన్‌గా ఉన్న నాగార్జునరెడ్డి పదవీ కాలము ముగియడముతో యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి సిపార్సుతో కానాలకామేశ్వరమ్మను చైర్మన్‌గా ఎన్నుకున్నారని చెప్పారు. దీనతో అమె నేడు స్థానిక కృష్ణత్యేజా ఫంక్షన్‌హాలు నందు బారీ జన సందోహము మద్య ప్రమాణ స్వీకారము చేయనున్నట్లు అయన చెప్పారు. ఈ కార్యక్రమమును నంద ిగయల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి యంయల్ఎ కాటసానిరామిరెడ్డి, జెట్‌పిటిసి సభ్యులు జిసిఆర్ వెంకటలక్ష్మమ్మ, యంపిపి రమాదేవి, మాజీ మార్కెట్ యాడు చైర్మన్ బివి.నాగార్జునరెడ్డి,సర్పంచు మెట్ల సరళ,మార్కెట్ యాడు డైరెక్టర్లు హాజరు అవుతారని చెప్పారు. కావున ప్రసమాణ స్వీకార కార్యక్రమము విజయ వంతము చేయాలని అయన కోరారు.

## 29న మాలమహానాడు పున:నిర్మాణ సన్నాహక సదస్సు

**కర్నూలు,డిసెంబరు 18,ప్రభాతవార్త :** ఈ నెల 29న విజయవాడలో మాలమహానాడు పున:నిర్మాణ సన్నాహక సదస్సుకు మాలమహానాడు మేధావులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సమావేశానికి సాదే డేవిడ్‌రాజుని సమావేశ రాష్ట్ర కన్వినర్‌గా,పంతగాని రమేష్, కుందా వెంకటేశ్వర్లు,తల్లమల్ల హుస్సేన్,జంగా త్రిమూర్తులు,జగడం సత్యన్నారాయణ,రాచప్రోలు మనోహర్,బిల్లా స్వామిదాస్, అరుణ,మిన్నులను కోకన్వినర్‌లుగా డా అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటలో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాల ముఖ్య సీనియర్ నాయకుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు డేవిడ్ రాజు,కుంద వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ నెల 29న విజయవాడ ఉండవల్లిలోని రాజగృహంలో జరుగు మాలమహానాడు పున:నిర్మాణ సన్నాహక సదస్సుకు మాలమేధావులు హాజరవ్వాలని కోరారు.

## నూతన రథశాల షెడ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గడివేముల, డిశంబర్18, ప్రభాతవార్త ;** గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన రథశాల షెడ్‌ను ఆదివారంనాడు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా ఆలయ ఈఓ, అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీ దుర్గా సమేత భోగేశ్వరస్వామిని దర్శించుని క్షీరాభిషేకం చేశారు. అర్చకులు శ్యామ్‌సుందరశర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఆలయ సిబ్బంది, ధర్మకర్తలు శాలువాతో సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎండోమెంట్ ఆఫీసర్ సుధాకర్‌రెడ్డి, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ రాచమల్లు గోపాలయ్య, ధర్మకర్తలు రమణయాదవ్, ఆలయ సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సెమిస్టర్ విధానాన్ని అహ్వానిస్తున్నాం

**- ఉపాధ్యాయులపై కక్షసాధింపు దోరణి సరికాదు : ఎమ్మెల్సీ**

**నంద్యాల విద్య, డిసెంబరు 18, ప్రభాతవార్తః** ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత చర్యల వల్ల విద్యావిధానం అసంపూర్తిగా లోపభూయిష్టంగా ఉందని బదిలీలకు సంబంధించి ఒక పాలసీ అంటూ లేకుండా సంవత్సరం అంతా సాగదీస్తు, ఊరిస్తు ఏడాపేడ మార్పులుచేస్తు విద్యారంగాన్ని అయోమయంలో పడేశారంటూ పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లాలో ఓ పిజి కళాశాలలో 76వ వార్షిక కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాంబేగ్, మౌలాలిల అధ్యక్షతన జరిగింది. సమావేశానికి రాష్ట్రశాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సాయి శ్రీనివాస్ తిమ్మన్న, రాష్ట్ర మాజీ అధ్యక్షులు షణ్ముర్తి, రాష్ట్రసహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, రాష్ట్ర సాంకేతిక కన్వీనర్ నాగేంద్రకుమార్, శ్రీనివాసులు, శివశంకర్ ప్రసాద్, సబ్బరాయుడు, శివప్రసాద్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఈప్రభుత్వం అడుకోవడం మంచికాదని, పిల్లల తల్లిదండ్రులు అందోళన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి అసన్నమైందని రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు మూతపడే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టె ముందు సంఘాల నాయకులతో చర్చించాల్సి ఉందని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దుచేస్తామని ప్రకటించి నాలుగేళ్లు కావాస్తున్న హామి నెరవేరలేదన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సెమిస్టర్ విధానాన్ని అహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులు 010 పద్దు కింద, కెజిబివి ఉపాధ్యాయులకు మినిమం టైంస్కేల్ అమలుచేయాలని డిమాండ్ చేశారు. శాసన మండలిలో గొంతుచించుకొని చెబుతున్నా ఈప్రభుత్వం వినిపించుకోవడం లేదని అరోపించారు. గురుకుల పాఠశాల టీచర్లకు పదవి వీరమణ వయసు 63 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. జీతాలు 1వ తేదిన చెలి ంచకపోవడం ఉపాధ్యాయులను మానసికంగా వేదించడం ఎందుకంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో సునీత, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్, వెంకటనాయక్, సురేష్‌బాబు, రంగస్వామి, సుబ్బయ్య, నరసింహారావు, నూరుల్లా, ప్రసాద్‌రావు, నారాయణస్వామి, చెన్నప్పరెడ్డి, వెంకటరత్నం, అంబటి రాజశేఖర్, రామిరెడ్డి, నరహరి నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.